

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 22 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 11


## కొండా లక్ష్మణ్ బాపూజీకి మంత్రి పువ్వాడ ఘన నివాళులు..



**ఖమ్మం, సెప్టెంబర్ 21(మనం బ్యూరో) :** మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. గురువారం ఖమ్మం నగరం లకారం ట్యాంక్ బండ్ పై గల కొండ లక్ష్మణ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడైన బాపూజీ తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడారని గుర్తు చేశారు. బాపూజీ అందించిన నిస్వార్థ సేవలను మంత్రి పువ్వాడ స్మరించుకున్నారు. తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఆర్‌జెసి కృష్ణ, కార్పొరేటర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి పాల్గొన్నారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన

– క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల తనిఖీ

–రూ.98 లక్షల 32 వేలతో ఆధునీకరించిన పాఠశాల ప్రారంభం



**మధిర, ఎర్రుపాలెం, సెప్టెంబరు 21(మనం న్యూస్) :** ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గురువారం క్షేత్రస్థాయిలో తణిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎర్రుపాలెం కస్తూరిబా గాంధీ విద్యాలయంను కలెక్టర్ పరిశీలించి విద్యార్ధులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను తెలుసుకొన్నారు. అదనపు భవనంను వినియోగించాలని, విద్యుత్ సరఫరాను మెరుగుపర్చాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదనపు టాయిలెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్ధులకు మెను ప్రకారం పాలు, పెరుగు మంచి పౌష్టికాహారం అందించాలని పాఠశాల ప్రత్యేక అధికారి నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ బోజనం చేశారు. కలెక్టర్ వెంట శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, ఎంపిడిఓ శ్రీనివాసరావు,



విద్యుత్ శాఖ ఏడి అనురాధ, ఎంఈఓ ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు ఉన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య**

విద్యార్ధులకు నాణ్యమైన విద్యానందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. గురువారం మధిర మండలం ఖమ్మంపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ''మన ఊరు, మనబడి'' కార్యక్రమంలో రూ.98 లక్షల 32 వేలతో ఆధునీకరించిన పాఠశాలను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి జిల్లా కలెక్టర్ పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలో చాక్బోర్డులు, డ్యూయల్ 7లో..

## 30న మంత్రి కేటీఆర్ రాక



**ఖమ్మం, సెప్టెంబర్ 21(మనం బ్యూరో) :** రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కెటిఆర్ ఈ నెల 30న ఖమ్మంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మున్నేరు పాత బ్రిడ్జి వద్ద నిర్మించబోయే తీగల వంతెనకు, మున్నేరు కిరువైపులా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకు స్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా రూ.1200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

## ఖమ్మం నగరాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాం

–రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ 3లో..

# గోపాలమిత్రల గోడు పట్టని ప్రభుత్వం

–'గోపాలమిత్ర'లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలి

–ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబరు 21 (మనంప్రతినిధి) : 'గోపాలమిత్ర' గోడును ప్రభుత్వం ఆలకించడం లేదు. శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని, గోపాల మిత్రలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నా పెడచెవిన పెడుతోంది.**

ఉమ్మడి జిల్లాలో 260 మంది గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అనుబంధంగా ఉన్న పశుగణాభివృద్ధి సంస్థలో దాదాపు1,600 మంది గోపాలమిత్రలు పనిచేస్తున్నారని, గోపాల మిత్రుల ముఖ్య విధి కృత్రిమగర్భధారణ, రైతు ఇంటి ముంగిట పశువులకి కృత్రిమ గర్భధారణ చేస్తూ రైతుల నుండి ఒక కృత్రిమ గర్భధారణ రుసుము క్రింద 40 రూపాయలను సంస్థకి చెల్లించాల్సి ఉంటుందని రజినీకాంత్ తెలిపారు . దాదాపు ప్రతి సంవత్సరం 18 నుండి 19 లక్షల డోసులు అంటే దాదాపు 7 నుండి 8 కోట్ల రూపాయలను సంస్థకి చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ 40 రూపాయలతో సంస్థ మనుగడ ముడిపడి ఉన్నందున ప్రతి గోపాలమిత్రకు సంస్థ ప్రతి నెల కొంత లక్ష్యం నిర్ణయించిందని, ఈ లక్ష్యాలను చేరకపోతే ఆ గోపాలమిత్రకి ప్రభుత్వం వారు చెల్లించే గౌరవ వేతనంలో కోత విధిస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ వేతనాన్ని 11,050 రూపాయలుగా గోపాలమిత్రలకు ఖరారు చేసింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావుకి గోపాలమిత్రలు కృతజ్ఞతలు తెలియజేశారు. గోపాలమిత్రల ముఖ్య కర్తవ్యం కృత్రిమ గర్భధారణ అయినప్పటికిని, పశు సంవర్ధకశాఖ నిర్వహించే అన్ని కార్యక్రమాలు అనగా పశుగర్భకోశ చికిత్స వైద్య శిబిరాలు , జీవాలలో నట్టల నివారణ , పశుగ్రాసాల పెంపకం , దూడల యొక్క పోషణ రైతు అవగాహన సదస్సులు , పశవులలో టీకాల కార్యక్రమం మొదలగు అన్ని రకాల కార్యక్రమాలలో పని చేపిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం రావాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఎటువంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇచ్చే వేతనం 7లో..

### గౌరవ వేతనం పెంచాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గోపాలమిత్ర జెఏసి కన్వీనర్ కాసిమళ్ళ రజినీకాంత్ మాట్లాడుతూ అనునిత్యం పశుసేవే పరమార్థంగా పనిచేస్తున్న తమకు గౌరవ వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో పాడి అభివృద్ధికి కృషి చేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. చాలి చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం తమ సేవలను గుర్తించి శాశ్వత ఉద్యోగులుగా పరిగణించి ఆదుకోవాలని కోరారు.

## 23న జరిగే సెమినార్ ను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్



**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈ నెల 23 24 తారీకుల్లో ఖమ్మం మంచి కంటి హాల్లో జరుగుతున్నాయని, ఈ సందర్భంగా 23న ఉదయం మంచి కంటి ఫంక్షన్ హాల్ లో మణిపూర్ మారణకాండ దేశ రాజకీయం ఒక చిత్రం అనే అంశం పైన సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ తెలిపారు. తిరుమలయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకయ్య భవనంలో డివైఎఫ్ఐ దోనేపల్లి వినయ్ అధ్యక్షతన అధ్యక్షతన జరిగిన తిరుమలాయపాలెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో షేక్ బసురుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23న మణిపూర్ మారణకాండ దేశ రాజకీయ ముఖచిత్రం అనే అంశంపైన సెమినార్ నిర్వహిస్తున్నట్లు, ప్రధాన వక్తగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సెమినార్ జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు దిండు మంగపతి మాట్లాడుతూ ఈ క్లాసులకు తిరుమలాయపాలెం మండలం నుంచి నుంచి 30 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. తెలియజేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి దాసరి మహేందర్ మండల కమిటీ సభ్యులు దోనేపల్లి వినయ్ రాజేష్ పవన్ సాయి వెంకటేష్ నాగరాజు నరేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు పప్పుల భద్రయ్య ఆశయాలను కొనసాగిస్తాం

### సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**తిరువంలాయపాలెం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు సిపిఎం సీనియర్ నాయకుడు పప్పుల భద్రయ్య ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పేర్కొన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు సిపిఎం సీనియర్ నాయకుడు పప్పుల భద్రయ్య ప్రథమ వర్ధంతి పిండిప్రోలు జరిగింది. ముందుగా పప్పుల భద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కొమ్ము శ్రీను మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం బాల్యం నుండి తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా బాటలో పయనించాడని పప్పుల భద్రయ్య జీవితం అందరికీ ఆదర్శమని ఆయన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరి నాగేశ్వరరావు పద్మనాబుల సుధాకర్ బింగి రమేష్ నాగటి సురేష్ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్ చామకూరి నాగభూషణం పప్పుల ఏసు దొండేటి నిర్మల్ రావు రామనబోయిన రవి చల్లా వెంకటేశ్వర్లు పిట్టల పాపారావు చామకూరి వీరన్న ప్రసాద్ పప్పుల చిన ఉపేందర్ కుమారులు పప్పుల శ్రీనివాసరావు పప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## బాలరాజును పరామర్శించిన జడల అంజయ్య

**కల్లూరు, సెప్టెంబర్ 21( మనం న్యూస్):** ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దర్నాశి బాలరాజు ఇటీవల జ్వరంతో అస్వస్థత కి గురైన సంగతి తెలుసుకొని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. బాలరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సరైన పౌష్టిక ఆహారం తీసుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. సెప్టెంబర్ 24న ఆదివారం ప్రభుత్వం ఆరోగ్యంపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని, మండలంలో పనిచేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రీషన్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిం షరీఫ్ , కోశాధికారి ఐ వెంకటేశ్వర రెడ్డి, తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల కృష్ణారెడ్డి, కల్లూరు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మండల అధ్యక్షులు జూపూడి జయరాజు, ప్రధాన కార్యదర్శి వలసాల సురేష్ ఉపాధ్యక్షుడు దర్నాశి కర్ణాకర్ రావు, సహాయ కార్యదర్శులు రవి,హరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతి ఫ్లెక్సీ ప్రింటింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రశాంతి ఫ్లెక్సీ అండ్ ఫోటో స్టూడియో ను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. యజమాని ఆదూరి ప్రభాకర్ రావు డిజిటల్ వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా ఫోటో గ్రాఫర్ గా స్టూడియో ను నిర్వహిస్తూ మండల ప్రజలకు అందుబాటులో ఉండడంతో అందరూ ఆదరించారని, అదేవిధంగా డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ రంగంలో ఆయనకు సహకరించి ఆర్థికంగా నిలబడేందుకు సహకరించాలని ఆయన అన్నారు. ప్రశాంతి ఫ్లెక్స్ డిజిటల్ ఫోటో అండ్ స్టూడియో యజమాని ఆదూరి ప్రభాకర్ మాట్లాడుతూ మండల నాయకులు,అధికారులు ,ప్రజలు ఆశీస్సులతో ఆశీర్వదిస్తే నాణ్యమైన ప్రింటింగ్ ను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, రైతుబంధు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, మండల కో ఆప్షన్ షేక్ కమ్లి, బోబోలు లక్ష్మణా రావు, మండల



సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి రాంబాబు, చారుగుండ్ల కిరణ్ , రాచమళ్ల నాగేశ్వరరావు, పాస్టర్ లు జీవన్ కుమార్, డేవిడ్ రాజ్, ఆదూరి రాజశేఖర్, పాత్రికేయ మిత్రులు ఉబ్బన ప్రభాకర్, కోట పుల్లయ్య, ఖమ్మంపాటి మల్లయ్య, ఏపూరి తిరుమల రావు, మర్రెల నాగేశ్వరరావు, చల్లా వెంకటేశ్వర రావు, నీలాద్రి డైరెక్టర్ బానోత్ బాలు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కిరణ్, ఏనుగుల అంజి, ఇర్ఫాన్ , యం. పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు : ఎస్ఐ రాజకుమార్

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో పలు అంశాలపై ఎస్ఐ రాజ్ కుమార్ విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు చేశారు. ముందుగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. అనంతరం ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యార్థి దశ నుండే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పాఠశాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోనూ, ప్రజలను సమాజ సేవపై చైతన్య పరచడంలో ముందుండాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని విద్యార్థులకు వివరించి చెప్పారు. చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి అని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్సన్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడకానికి దూరంగా ఉండాలి అని, పాఠశాలలో విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్ఐ సత్యనారాయణ విద్యార్థులకు



పలు సలహాలు సూచనలు చేసి విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని చూసి వారిని అభినందించి వరికి కొంత నగదు బహుమానం చేశారు. గతంలో 10వ తరగతి పరీక్షల ముందు విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, జామెంట్రీ బాక్సులు అదే విధంగా పది పరీక్షల్లో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థికి అరుదైన బహుమానం కూడా అందించిన విషయం విధితమే. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమతెరలు పంపిణీ


### ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ శివారు వలస ఆదివాసి గ్రామం శ్రీరామ్ పురంలోధానదర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ గిరిజనులకు దోమతెరలు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 65 కుటుంబాలు వున్నాయని ,వీరికి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందటం లేదని ,ఈ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కూడా లేదని ,చిన్నపిల్లలు చదువుకోవడానికి కనీసం అంగన్వాడీ కేంద్రం కూడా లేక పిల్లలు చెట్లు పుట్టలు పట్టుకొని బాల్యం వృదా చేసుకుంటున్నారని తెలిపారు. చీకటి పడితే విద్యుత్ సౌకర్యం లేక విష పురుగులు కుట్టి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా వున్నాయని అధికారులు తక్షణమే స్పందించి ఈ గ్రామానికి విద్యుత్ సౌకర్యం రోడ్లు ,అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏ విధమైన అవసరం వచ్చినా దాన ధర్మా ట్రస్ట్ తరుపున సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ,ఈ గ్రామంలో ప్రైవేటు ఉపాధ్యాయుడిని పెట్టి పిల్లలకు చదువు చెప్పే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఓయూ ప్రొఫెసర్ జాడి మురళీధర్

### దశదినకర్మలకు ఆర్థిక సహాయం



**కరకగూడెం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** మండల పరిధిలోని చొప్పాల గ్రామానికి చెందిన జాడి లక్ష్మయ్య గత కొద్ది రోజుల క్రితం డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జాడి.మురళీధర్,జాడి. కొటేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల ఉపాధ్యక్షులు జాడి.రామనాథం ఆయన దశదినకర్మలకు 50 కేజీల బియ్యం 30 కేజీల చికెన్ తో పాటు వంటకు సరిపడా సామాగ్రి బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జవ్వాజి. సమ్మయ్య,చప్పిడి వెంకటేశ్వర్లు,గొగు.వెంకట్ కొండగొర్ల.కోటేశ్వరరావు, రామటెంకి. పూర్ణచంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాం

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, సెప్టెంబర్ 21(మనం బ్యూరో) :** ఖమ్మం నగరాన్ని గడిచిన 9 ఎండ్లలో ఊహలకందని విధంగా అభివృద్ధిని చేసి మోడల్ నగరంగా తీర్చిదిద్దామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలో రూ.2.95 కోట్లతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు మన ఖమ్మం నగరం రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని ఇంతటి అభివృద్ధి సాధించిన రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఖమ్మం నగరం 19వ డివిజన్ నందు ఎస్డిఎఫ్ నిధులు రు.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.1.20 లక్షలతో, 14వ డివిజన్లో రూ.85 లక్షలు, నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఒకప్పుడు ఖమ్మం నగరం మురికి కూపంలా ఉండేదని, సరైన రోడ్డు వ్యవస్థ, మురుగు వ్యవస్థ, త్రాగునీటి కొరత, అభివృద్ధి ప్రణాళిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, వాటన్నింటిని గమనించి శాసనసభ్యులుగా గెలిచిన నాటి నుండి కేవలం ఖమ్మం అభివృద్ధిపై ఒక ప్రణాళికతో, చిత్తశుద్ధితో పని చేసి ఒక రూపుకు తీసుకురావడం జరిగిందని అన్నారు. నేడు మనం చూస్తున్న, అనుభవిస్తున్న అభివృద్ధి ఎన్నో రోజుల కఠోర శ్రమ, కోట్ల రూపాయల నిధులు సమీరణ వల్లే సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం నగరం నా ఇల్లు, ప్రజలంతా నా కుటుంబ సభ్యులు కాబట్టే నా ఇంటిని శుభ్రం చేసిన మాదిరిగా చెత్త సేకరణ, మురుగు తొలగింపు, రోడ్లు, డ్రైన్లు, ప్రతి రోజూ ఇంటింటికీ త్రాగునీరు సరఫర ఇలా అనేక పనులు చేపట్టి అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. అభివృద్ధి విషయంలో నిబద్ధతతో ఉన్నాం. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చెప్పిన అన్ని పనులు చేయడం జరిగిందిని, కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రజల అవసరాలకనుగుణంగా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఖమ్మం నగరానికి



వచ్చినన్ని నిధులు ఏ మున్సిపల్ కార్పొరేషన్కి రాలేదు. అది కేవలం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ వల్లే సాధ్యమైందని. ఇంకా కావాల్సిన నిధులు కూడా తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ లు చామకూరి వెంకన్న, మేడారపు వెంకటేశ్వర్లు, కురాకుల వలరాజ్, దండా జ్యోతి రెడ్డి, మున్సిపల్ ఎంఈ కృష్ణలాల్, డి.ఇ.ధరణి కుమార్, సతీష్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ రంజిత్, నాయకులు ఆర్.జె.సి కృష్ణ, పగడాల నాగరాజు, దేవబక్తుని కిషోర్ బాబు, కొల్లు పద్మ, బిచ్చాల తిరుమలరావు, పరమేశ్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రితో ఎంపీ రవిచంద్ర భేటీ

**– ఖమ్మం స్టేషన్ లో పలు రైళ్లు ఆపాలని వినతి**



**ఖమ్మం, సెప్టెంబర్, 21(మనం బ్యూరో) :** తమిళనాడు, బీహార్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం రైల్వే స్టేషన్ లో తమిళనాడు, గయా మాస్ సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు ఆయన గురువారం పార్లమెంట్ ఆవరణలోని రైల్వే మంత్రి కార్యాలయంలో అశ్వినీ వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఖమ్మం అతి పురాతన జిల్లా కేంద్రమని.. చుట్టుపక్కల ఉన్న వందలాది గ్రానైట్ పరిశ్రమలు, క్వారీల్లో తమిళనాడుకు చెందిన వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బీహార్ కు చెందిన వలస కూలీలు, ఇతర కార్మికులు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైస్ మిల్లులు, ఇతర పరిశ్రమల్లో పనులు చేస్తున్నారని తెలిపారు. వీరంతా తమ సొంత రాష్ట్రాలకు ఈ రైళ్ల ద్వారా వెళ్లాలంటే.. విజయవాడ లేదా వరంగల్ వెళ్లాల్సి వస్తుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర నివేదించారు. సమస్య తీవ్రతను గుర్తించి వీలైనంత తొందరగా రెండు రైళ్లకు ఖమ్మం లో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని రవిచంద్ర కోరారు. తక్షణమే నివేదిక తెప్పించుకుని తగిన చర్యలు తీసుకుంటానని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యం కలిగి ఉండాలి

## ఫ్రెషర్స్ డే వేడుకల్లో రిటైర్డ్ ప్రొఫెసర్ వి శ్రీనివాస్

**మణుగూరు, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** జీవితంలో స్థిరపడాలనే సంకల్పంతో పాటు విద్యార్థి దశలోనే అకుంఠిత దీక్షతో భవిష్యత్తు నిర్మాణానికి కష్టపడాలని, దానికి అవసరమైన ప్రణాళికలు డిగ్రీ దశలోనే ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా పనిచేయాలని ప్రొఫెసర్ వి శ్రీనివాస్ (రిటైర్డ్) అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం లో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన విద్యార్థులను కళాశాలకు పరిచయం చేస్తూ అనేక అంశాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసే ఈ కార్యక్రమం చాలా ఉల్లాసవంతంగా, నిర్మాణాత్మకంగా ఉంటుందని దీని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకుంటేనే విజయాలు నమోదు చేయగలరని తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ గిరిజన విద్యార్థుల శ్రేయస్సు కోసం అనేక ప్రాంతాలకు వెళ్లి కళాశాల అభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే సింగరేణి, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ వంటి సంస్థలను సైతం అభివృద్ధిలో భాగస్వాములు చేయడం జరుగుతుందని దానిని విద్యార్థులు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. అనేక సందర్భాల్లో విద్యార్థులు కనబరిచే ప్రతిభ పాటవాలు తాము పడిన కష్టమంతా మర్చిపోయేలా చేస్తాయని అన్నారు. యూనివర్సిటీలో అన్ని విధాల నా అభివృద్ధికి సహకరించిన మా గురువు ప్రొఫెసర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో భాగస్వాములు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా



వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపల్ సుదర్శన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్ కుమార్, మహమ్మద్ కరీం, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్ బాబు, పి భాస్కరరావు, సాంబమూర్తి, అశోక్ శివ కుమార్, నాగిరెడ్డి, జబ్బర్, శిరీష, స్రవంతి మరియు బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం



**అశ్వాపురం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** అశ్వాపురం మండలం ఎస్సీ కాలనీ నందు శ్రీ షిరిడి సాయి నాధుని ఆలయ ధర్మకర్త నలగట్ల సత్యప్రకాష్-జ్యోతి దంపతులు నిర్మించిన ఆలయంలో అడ్వకేట్ రావిలాల రామారావు, జూనియర్ లెక్చరర్ ఇన్ ఫిజిక్స్ రాధానాగిని, వారి సుపుత్రికలు హిరణ్య శ్రీ, సాయి సంవిత, నేహాశ్రీ లచేత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లగట్ల సత్యప్రకాష్ మాట్లాడుతూ.. ప్రతివారం ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న, నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యులకు శ్రీ శిరిడి సాయి నాధుని ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి నరసింహారావు, ఇసంపల్లి కృష్ణ, కొమ్ము రాంబాబు, గొల్లపల్లి నరేష్ కుమార్, గద్దల చైతన్య, ఇసంపల్లి లింగన్న, ఇసంపల్లి అశోక్, ఐలపాక వరప్రసాద్, గ్రామస్తులు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు

**– కోట్లాది రూపాయల నిధులతో కొత్తగూడెం అభివృద్ధి**
**– పట్టణ పల్లె ప్రగతితో హరితమయం : ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి):** బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కొత్తగూడెంలో అంతర్భాగంగా ఉన్న లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీలో సుమారు 80 లక్షల రూపాయల నిధులతో ఎమ్మెల్యే వనమా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వనమా శ్రీనగర్ వార్డులలో పర్యటించారు. శ్రీనగర్ గ్రామ పంచాయతీలో పలు వార్డులలో ప్రజలతోపాటు పాదయాత్ర చేసి ప్రజాసమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే వనమా అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, పట్టణ ప్రగతి, పల్లె ప్రగతితో అటు పట్టణాల్లో ఇటు గ్రామాలను సస్యశ్యామలం చేస్తున్నామని, పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయల నిధులు ఇచ్చారని వాటితో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో



ముందుకు తీసుకు వెళుతున్నానని, అన్ని వర్గాల ప్రజలందరూ, అభివృద్ధికి సహకరించాలని వనమా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ శ్రీమతి భుక్యా సోనా, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబురావు, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, సర్పంచ్ పూనం నాగేశ్వరరావు, భూక్య పద్మ, తాటి పద్మ, ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల సాంబశివరావు, బిఆర్ఎస్ నాయకులు శేషాద్రి వినోద్, కొండలరావు, షఫీ, దరావత్ నాగేశ్వరరావు, రవి, ఆకుల సుధాకర్, పుల్లయ్య, నారాయణరావు, చారి, కొండయ్య, రామారావు, శీను మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం

**మణుగూరు, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** మణుగూరు గుట్ట మల్లారం శ్రీ చైతన్య కరికులం లో గురువారం బీ హ్యాపీ బి హెల్దీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మణుగూరు శ్రీ చైతన్య పాఠశాల యోగ ఉపాధ్యాయుడు పిల్లలచే యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సాయి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు తినవలసిన ఆహారాన్ని ఆరోగ్యంగా ఉండవలసిన సూత్రాలని వివరించారు. అందరూ హ్యాపీగా ఆరోగ్యంగా ఉంటేనే చదవగలరని సూచించారు. ప్రతి ఆహారం కలుషితం అవుతుందని దానివల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని, యోగ వ్యాయామం లాంటివి ప్రతిరోజు చేస్తేనే ఆరోగ్యంగా ఉండగలరని, ఆరోగ్యంగా ఉంటే ఆనందం దానంతట అదే మన సొంతమవుతుందని పిల్లలకి తెలియజేశారు.

# సింగరేణి కార్మికులకు రూ. 1450 కోట్ల ఏరియర్స్ విడుదల

- డైరెక్టర్ ఫైనాన్స్ పర్సనల్ ఎన్.బలరాం
- సింగరేణి చరిత్రలో తొలిసారి ఇంత పెద్ద మొత్తంలో ఒకే దఫా ఎరియర్స్ చెల్లింపు
- సగటున ఒక్కో కార్మికునికి 3 లక్షల 70 వేల రూపాయలు
- అత్యధికంగా 9 లక్షల 91 వేలు పొందిన రామగుండం ఏరియా హెడ్ ఓవర్ మెన్
- దసరా దీపావళి బోనస్ లు కూడా ఇలాగే సకాలంలో చెల్లిస్తాం



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 21 (మనంప్రతినిధి) :** సింగరేణి కార్మికులకు 11వ వేజ్ బోర్డు బకాయిలు 1,450 కోట్ల రూపాయలను యాజమాన్యం గురువారం మధ్యాహ్నం విడుదల చేసింది. సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశం మేరకు డైరెక్టర్ ఫైనాన్స్ మరియు పర్సనల్ ఎన్.బలరాం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆన్లైన్ ద్వారా 39 వేల మంది కార్మికుల ఖాతాల్లోకి ఈ ఎరియర్స్ ను మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్.బలరాం మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో ఒకే దఫా ఎరియర్స్ మొత్తం చెల్లించడం ఇదే తొలిసారి అన్నారు. తొలుత రెండు దఫాలుగా ఎరియర్స్ చెల్లించాలని భావించినప్పటికీ, సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీధర్ ఆదేశం మేరకు అనుకున్న సమయానికి కన్నా ముందే ఒకేసారిగా ఎరియర్స్ చెల్లింపుకు సన్నాహాలు పూర్తి చేశామన్నారు. 11వ వేజ్ బోర్డు జీతాలను కూడా సింగరేణి సంస్థ కోల్ ఇండియా కన్నా ముందే అమలు జరిపిందని ఆయన గుర్తు చేశారు. 11వ వేజ్ బోర్డు ఎరియర్స్ కోల్ ఇండియాలోని కొన్ని సబ్సిడరీ కంపెనీలు ఇంకా చెల్లించలేదని, దశలవారీగా చెల్లించడానికి సమాయత్తం అవుతున్నాయని తెలిపారు. కానీ సింగరేణి సంస్థ ఒకేసారిగా ఎరియర్స్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు. కార్మికులకు చెల్లించే ఎరియర్స్ లో ఇన్ కంటాక్స్, సీఎంపిఎఫ్, పెన్షన్ కు చెల్లించాల్సి ఉన్న సొమ్మును మినహాయించి మిగిలిన మొత్తాన్ని కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన 700 కోట్ల రూపాయల లాభాల బోనస్ ను దసరా పండుగకు ముందుగానే చెల్లించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, అలాగే దీపావళి బోనస్ గా పేర్కొనే పి.ఎల్.ఆర్ బోనస్ ను కూడా ఆ పండుగకు ముందే చెల్లించడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఎరియర్స్ బోనస్ చెల్లింపుల విషయాల్లో కొందరు అనవసర అపోహలు కలిగిస్తున్నారనీ, వీటిని కార్మికులు ఎవరు నమ్మాల్సిన అవసరం లేదన్నారు. ఎవరూ అడగకముందే ఎరియర్స్, బోనసుల చెల్లింపును సింగరేణితన బాధ్యతగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందన్నారు.పెద్ద మొత్తంలో ఎరియర్స్ పొందిన కార్మికులు ఈ సొమ్మును పొదుపుగా వాడుకోవాలని, కుటుంబ భవిష్యత్తుకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక సంక్షేమానికి సింగరేణి సంస్థ అంకితమై పనిచేస్తుందని ఉద్యోగులు కూడా తమ పని గంటలు సద్విని చేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, ఇదే విధంగా మరిన్ని లాభాలు, సంక్షేమం అందుకోవాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్ సింగరేణి భవన్లో అత్యధిక ఎరియర్స్ పొందిన లచ్చయ్య, (రూ 6.97 లక్షలు) రవి బాబు (రూ.6.81 లక్షలు) సత్యనారాయణ రెడ్డి (6.69లక్షలు) లకు డైరెక్టర్ ఫైనాన్సు అండ్ పా ఎన్.బలరామ్, జీఎం కోఆర్డినేషన్ ఎం.సురేష్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ, ఎన్ వి.రాజశేఖర్ రావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.9.91 లక్షలతో సింగరేణి టాపర్ గా సుదర్శన్ రెడ్డి...గురువారం నాడు 11 వ వేజ్ బోర్డు ఎరియర్స్ పొందిన వారిలో సింగరేణి టాపర్ గా రూ.9.91 లక్షలు పొందిన రామగుండం ఒకటి ఏరియాకు చెందిన వేముల సుదర్శన్ రెడ్డి నిలిచారు.రెండవ స్థానంలో రూ.9.35 లక్షలతో రామగుండం 2 ఏరియాకి చెందిన ఈ ఇపి ఆపరేటర్ మీర్జా ఉస్మాన్ బేగ్ ఉండగా, మూడో స్థానంలో రూ.9.16 లక్షలతో శ్రీరాంపూర్ ఏరియాలో హెడ్ ఓవర్ మెన్ గా పనిచేస్తున్న ఆడెపు రాజమల్లు నిలిచారు. అన్ని ఏరియాల్లో అత్యధిక ఎరియర్స్ పొందిన ఉద్యోగులను ఏరియాలో జనరల్ మేనేజర్లు ఘనంగా సన్మానించి చెక్కులని అందజేశారు. సింగరేణి యాజమాన్యం ఒకేసారి ఎరియర్సు చెల్లించడం పట్ల సింగరేణి ఉద్యోగులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్జాతీయ న్యాయ మహాసభకు రమేష్ కుమార్ మక్కడ్

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 21 (మనంప్రతినిధి) :** బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఇంగ్లండ్ మరియు వేల్స్ బార్ కౌన్సిల్, ది లా సొసైటీ ఆఫ్ ఇంగ్లాండ్ అండ్ వేల్స్ మరియు కామన్వెల్త్ లాయర్స్ అసోసియేషన్ ల సహకారంతో న్యూ ఢిల్లీలో లోని విజ్ఞాన్ భవన్ లో ఈ నెల 23, 24 తేదీల్లో జరగనున్న 'ఇంటర్నేషనల్ లా కాన్ఫరెన్స్' లో పాల్గొనేందుకు ప్రతినిధిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ ఎంపికయ్యారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే ఈ మహాసభల్లో భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.వై. చంద్రచూడ్, ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రారంభోత్సవ వేడుకకు గౌరవ అతిథిగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కూడా హాజరవుతారు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తారు.ఆయనతోపాటు కేంద్ర కార్మిక, ఉపాధి, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భుపేందర్ యాదవ్ తో పాటు యునైటెడ్ కింగ్డం లార్డ్ ఛాన్సలర్తో పాటు భారతదేశ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా పాల్గొంటారు.భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని బార్ కౌన్సిల్ సభ్యులు, అన్ని జిల్లా బార్ అసోసియేషన్ల అధ్యక్షులు ప్రతినిధులుగా పాల్గొనే ఈ మహాసభలో వివిధ దేశాల న్యాయమూర్తులు, న్యాయవాదులు, అంతర్జాతీయ బార్ నాయకులు, సుప్రీంకోర్టు మరియు భారతదేశంలోని వివిధ హైకోర్టులు, సుప్రీం కోర్ట్, నుండి న్యాయ కోవిదులు కూడా ఈ మహాసభలో పాల్గొంటారు. విదేశాల నుండి ప్రఖ్యాత న్యాయవాద సంఘాల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.న్యాయ రంగంలో అంతర్జాతీయ సహకారం, న్యాయ నిపుణుల మధ్య అవగాహన మరియు సహకారాన్ని ప్రోత్సహించడం, భౌగోళిక సరిహద్దులు మరియు అధికార వ్యత్యాసాలను అధిగమించడం ఈ సదస్సు యొక్క నినాదం. జస్టిస్ డెలివరీ సిస్టం లో ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం నేపథ్యంలో, ప్రపంచ వ్యాపిత వివాదాల పై ప్రపంచ వ్యాపిత చట్టాలు – అంతర్జాతీయ న్యాయ పరిష్కారాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో న్యాయం మరియు న్యాయ సహాయం పొందడం, 'జస్టిస్ డెలివరీ సిస్టం' పై




సోషల్ మీడియా ప్రభావం, అంతర్జాతీయ లావాదేవీలలో ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం, కృత్రిమ మేధస్సు – న్యాయ వ్యవస్థ, మేధో సంపత్తి హక్కులు, మారుతున్న నేర చట్టాలు, స్థిరమైన న్యాయవాద వృత్తిని నిర్మించడం, న్యాయ నిపుణులు, సంస్థల పాత్రను అభివృద్ధి చేయడం, న్యాయ విద్య భవిష్యత్తు – రాబోయే తరం న్యాయవాదులు, తదితర 10 అంశాలపై ఈ మహాసభ చర్చిస్తుంది.

# న్యాయం జరిగే వరకూ నిరాహారదీక్షలు చేస్తాం

**....టిఎన్టియుసి అధ్యక్షుడు హరిప్రసాద్**

**బూర్గంపహాడ్. సెప్టెంబర్ 21 (మనం న్యూస్)ః**



బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ ,టిఎన్టియుసి ఆధ్వర్యంలో 10 వ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరసన జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం, ఐటిసి టిఎన్ టియు ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు 10 వ రోజు రిలే నిరాహార దీక్షలో ముక్కు జీవన్ రెడ్డి , కర్రీ వెంకట్ , కె. రాంకిశోర్ . ఏ. శ్రీనివాస్ రావు , కుమార్ , దీక్ష లో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం లో గల ఐటిసి కర్మాగారం రికగ్నైజడ్ యూనియన్ టిఎన్టియుసి అధ్యక్షుడు కనకమెడల హరిప్రసాద్ మాట్లాడుతూ ఎంతో విజన్ ఉన్న నాయకుడిగా 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ప్రజలందరికీ నిస్వార్ధంగా సేవలు అందించిన మహోన్నతమైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేయడం వైసిపి ప్రభుత్వం కక్షపూరిత ధోరణి ని కనబరుస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఓటుతో ఆ పార్టీకి బుద్ధి చెప్తారని తెలుగుదేశం పార్టీ నేతలు ఎప్పుడూ ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేస్తూ ఉంటారని గుర్తు చేశారు. అభివృద్ధి ప్రదాతగా పేరు సంపాదించుకున్న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన జ్వాలలు ఉవ్వెత్తున కొనసాగుతున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం భద్రాచలంలో టెంపుల్ అభివృద్ధి గాని కరకట్ట నిర్మాణం గాని ఆనాడు చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.

# కోపరేటివ్ సొసైటీలో రాజకీయాలకతీతంగా రుణాలు ఇవ్వాలి

**... రైతు సంఘం, సిపిఎం మండల కమిటీలు డిమాండ్**

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం కోపరేటివ్ సొసైటీ పరిధిలో కొత్త రుణాలను మంజూరి విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరుతూ గురువారం కోపరేటివ్ సొసైటీ సీఈవో మందడి శ్రీనివాసరెడ్డి కి తెలంగాణ రైతు సంఘం సిపిఎం మండల కమిటీలు వినతి పత్రం అందజేశాయి. అనంతరం రైతు సంఘం మండల కార్యదర్శి బింగి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఎంతో మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సహకార వ్యవస్థలో ఇట్లాంటి జరగటం దారుణమని, అర్హులైన రైతులందరికీ రుణాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాజకీయ జోక్యాన్ని నివారించి కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో అర్హులైన రైతులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి నాగాటి సురేష్, రైతు సంఘం నాయకులు మద్దిలేని శ్రీనివాస్, వల్లపు కోటయ్య, కొమ్ము వెంకన్న, గోపోజి రవి, బచ్చలకు రాములు,



లింగస్వామి, నవీన్, వెంకటేశ్వరరావు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డ్రయినేజీ పనులను పరిశీలించిన రేగా కాంతారావు



**అశ్వాపురం, సెప్టెంబర్ 21. (మనం న్యూస్) :** మొండికుంట ప్రధాన రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన ముత్తినేని వీరయ్య



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామం లో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన రాయబారపు తిరపతమ్మ పార్థివ దేహానికి ముత్తినేని వీరయ్య పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాతాకుల శ్రీనాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్పించిన ట్రాఫిక్ ఎస్ఐ



**భద్రాచలం, సెప్టెంబర్ 21( మనం న్యూస్) :** భద్రాచలంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో హెవీ వెహికల్స్ తిరగటం వలన అంబేద్కర్ సెంటర్లోని రోడ్లు మొత్తం పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడి ప్రజలకు నానా ఇబ్బందిగా ఉండేది అది చూసిన ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ గురువారం తాను, తన సిబ్బందితో పాటు తన సొంత ఖర్చులతో అంబేద్కర్ సెంటర్లో ని రోడ్ మరమ్మతులు చేయిస్తున్నారు.వారికి భద్రాచలం పట్టణవాసులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు ఎస్ఐ శ్రీనివాస్ ని అభినందించారు.

## అంగన్ వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి

**కరకగూడెం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** అంగన్వాడీ టీచర్లు, అయల కు కనిషవేతనం ఇవ్వాలని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. మండల పరిధిలోని ఉన్నా అంగన్ వాడీలు నిరవ ధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం కరకగూడెం అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం నిర్వహించి ఆయన విగ్రహానికి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్ వాడీ టీచర్లు, అయాలకు కనీస వేతనం 26,000 రూపాయలు అవ్వాలని, వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, సిఐటియూ మండల అధ్యక్షులు కొమరం కాంతారావు, సిపిఐ మండల కార్యదర్శి వంగరి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి, గడపగడపకు బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ

**కరకగూడెం, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** మండల పరిధిలోని అనంతారం, ముత్తారం గ్రామాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు, గ్రామాలలో పట్టణాలలో చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య గౌడ్ మాట్లాడుతూ మూడవసారి ముచ్చటగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం పని చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలలో గడపగడపకు ఇంటింటికి బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రేగా.సత్యనారాయణ, పసునూరి.అంజయ్య, బత్తిని.సీతయ్య,అత్తడ.ముకుంద, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యం

### ఎమ్మెల్యే రేగా కాంతారావు



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామగ్రామంలోనూ అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే రేగా కాంతారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో రేగా కాంతారావు పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సుమారు 32 లక్షల రూపాయలతో నిర్మించిన మన ఊరు మన బడి ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కిచ్చనపల్లి నుండి రాఘవపురం వరకు బైపాస్ రోడ్డు కోసం సుమారు రెండు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు, అనంతోగు నుండి ఏజిహెచ్ వరకు సుమారు 45 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమ పథకాలలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. అన్నదాతలకు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేయడంతో పాటుగా రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం టిఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, జెడ్పిటిసి కొమరం హనుమంతు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, మర్కోడ్ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు ఉకే కిషోర్ బాబు, కొమరం సతీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాలు పొందేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

### – బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి , ఇంటి నిర్మాణాలు కూడా లేని స్థలాలకు జీఓ నంబర్ 76 ద్వారా ఇంటి పట్టాలు పొందేందుకు అక్రమ పద్ధతిలో దరఖాస్తులు చేసుకున్న ప్రజాప్రతినిధుల భర్తలు మరియు వారి బంధువులపై తగు చట్టపరమైన చర్యల తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్ డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెంలోని బిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కామేష్ మాట్లాడుతూ, కొత్తగూడెం పట్టణంలో కొన్ని దశాబ్దాలుగా నివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్నవారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశముతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ నంబర్ 76 ను తప్పుదోవ పట్టించే విధంగా కొంతమంది అధికార పార్టీ ప్రజాప్రతినిధుల భర్తలు మరియు వారి బంధువులైన 33 వ వార్డు కౌన్సిలర్ అయిన రావి మమత, భర్త రాంబాబు దరఖాస్తు నంబర్ 76 ఎపిఎల్ బిడిడి 230619006914 గాజులరాజంబస్తి 311.00 చదరపు గజాల ఖాళీ స్థలములో , మరియు ఎండి షాహెరా 25 వ వార్డు కౌన్సిలర్ , దరఖాస్తు నంబర్ 76 ఎపిఎల్ బిడిడి230529006728 , కూలీలైన్ , రైతుమార్కెట్కు చెందిన ఖాళీ స్థలములో 480 చదరపు గజాలు మరియు, మోరె భాస్కర్, మోరె పార్వతి కూలీలైన్ దరఖాస్తు 76 ఎపిఎల్ బిడిడి230529006730, 494.00 చదరపు గజాలు రైతుమార్కెట్కు చెందిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి , అక్రమ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగులను తప్పుదోవ పట్టించే విధంగా అక్రమ మార్గంలో ఖాళీ స్థలాలలో ఇండ్లేలేని ప్రదేశంలో ఇంటి పట్టాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న సదరు వ్యక్తులపై మరియు వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కామేష్ తెలిపారు. విలువైన స్థలాలు అప్పనంగా కాజేసేందుకు కావలసిన పత్రాలను సృష్టించిన రెవెన్యూ మున్సిపల్ అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో అక్రమ పద్ధతుల్లో ఎవరు కూడా ఇలాంటి సాహసాలు చేయరని కామేష్ తెలిపారు.

## మెసేజ్ అలెర్ట్ ...నో టెన్షన్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (మనం ప్రతినిధి):** గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చాలామంది మొబైల్ వినియోగదారులకు, చిత్రమైన ధ్వని మరియు వైబ్రేషన్తో మెసేజ్ అలర్ట్ వచ్చింది. దీంతో చాలామంది మొబైల్ వినియోగదారులు ఆందోళనకు గురయ్యారు. కానీ మెసేజ్ అలర్ట్ వచ్చేముందు ఎస్ఎంఎస్ (షార్ట్ మెసేజ్ సర్వీస్) లో భారత ప్రభుత్వ టెలి కమ్యూనికేషన్ విభాగం నుండి ఓ మెసేజ్ కూడా వచ్చింది. నేషనల్ డిజాస్టర్ నిర్వహణ అథారిటీ అమలు చేస్తున్న టెస్ట్ – ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థకి పంపబడింది. ప్రణాళికాబద్ధమైన ట్రయల్ ప్రాసెస్లో భాగంగా నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సహకారంతో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, భారత ప్రభుత్వం ద్వారా ఈ సందేశం పంపబడుతోంది. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్ టెస్టింగ్లో భాగంగా ఈ మెసేజ్ వచ్చినట్లు తెలిసింది.ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజా భద్రత మరియు అత్యవసర సమయంలో సకాలంలో హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తంగా ఉంచేందుకు ఈ వ్యవస్థ పని చేస్తుందని, మొబైల్ వినియోగదారులు ఆప్షన్లో దీనిని ఉంచుకోవచ్చు లేదా తీసివేయొచ్చని తెలిసింది.

## అభయ సాయిబాబా దేవాలయంలో అన్నదానం



**మధిర, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నంటూ మధిర పట్టణంలోని ఎన్జీవోఎస్ కాలనీ అభయ సాయిబాబా దేవాలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా దాతలు పాటిబండ్ల వినయ్ కుమార్ నాగమణి, ప్రతాపనేని నాగేశ్వరరావు ప్రగతిల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు

# గృహలక్ష్మి పథకం కింద 1000 ఇల్లు మంజూరు

**మధిర, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) : తెలంగాణ** ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి ద్వారా అర్హులైన పేదలకు రూ. 3 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించుకునేందుకు మధిర మండలం, మధిర మున్సిపాలిటీకి సుమారు 1000 ఇల్లు మంజూరైనట్లు బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సహకారంతో మధిర మండలం, పట్టణం కి వెయ్యి ఇల్లు మంజూరు కావడం జరిగిందని దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను త్వరలో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మధిర మండల, పట్టణానికి వెయ్యి ఇల్లు మంజూరు చేయటం పట్ల జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ,ఎంపీ నామా నాగేశ్వరరావు కి, ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు కి ,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్



కొండబాల కోటేశ్వరరావు కి, ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు పల్లపోతుల వెంకటేశ్వరరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, రైతుబంధు మండల కన్వీనర్ చావా వేణుబాబు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాకు నూతన మేజిస్ట్రేట్లు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (మనంప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు, నూతనంగా అపాయింట్ అయిన మెజిస్ట్రేట్ ల నుంచి ఇద్దరిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం కోర్టులకు కేటాయించారు. సాయిశ్రీను 2వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గా, శివనాయక్ ను 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గా, సూరిరెడ్డిని భద్రాచలం మెజిస్ట్రేట్ గా పోస్టింగ్ ఇచ్చారు. చాలా కాలంగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసినందుకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ హై కోర్టుకు కృతజ్ఞతలు తెలిపింది.



# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో ఎవ్వరూ చేరలేదు

## జిల్లా కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్



**బోనకల్, సెప్టెంబర్21(మనం న్యూస్) :** కలకోట తో పాటు మండలంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ పటిష్టంగా ఉందని, కలకోట లో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నుంచి 40 కుటుంబాలు చేరారన్న బూటకపు ప్రచారాన్ని రాష్ట్ర పీసీసీ సభ్యులు పైడిపల్లి కుమార్ తీవ్రంగా ఖండించారు. కలకోట గ్రామంలో పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని అన్నారు .మధిర సీటు కాదు కదా! పైడిపల్లి కిషోర్ కుమార్ ఓటు బ్యాంకును గండి కొట్టలేరంటు ఎద్దేవా చేశారు. నా నలభై సంవత్సరాల రాజకీయ చరిత్రలో బూటకపు ప్రచారం చూడలేదన్నారు గ్రామంలో కనీసం ఒక్క కార్యకర్త కూడా కాంగ్రెస్ పార్టీ మారే పరిస్థితిలో లేరని, గతంలో కూడా ఎన్నడు ఈ విధమైన దాఖలాలు లేవని, భవిష్యత్ లో కూడా ఇటువంటివి ఉండవని స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకే కండువాలు కప్పుతు కుటిల రాజకీయ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రాజకీయాలలో విలువలు అవసరం అని, విలువలు లేని రాజకీయాలు మేము చేయమని అన్నారు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అడుగుజాడల్లోనే కలకోట కాంగ్రెస్ ప్రజలంతా ఉన్నారని ముక్తకంఠంతో చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి కండువాలు కప్పుకుంటే పథకాలు అందిస్తామని కొందరు బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా గ్రామంలోని ప్రజలతో పాటు, మండల,రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చారని అందుకు సంకేతంగానే తుక్కుగూడలో జరిగిన విజయభేరి సభ నిదర్శనం అన్నారు, ఎవరెన్ని రకాలుగా ప్రజలను ప్రలోభపెట్టాలని చూసినా ఇక్కడ కుదరదని, భట్టి విక్రమార్క గెలుపును ఎవరు ఆపలేరన్నారు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లోనే ఆరు గ్యారెంటీ కార్డులతో ఇచ్చిన వాగ్దానాలని నెరవేర్చుతామని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించేందుకు సిద్ధమయ్యారని ఇది బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక డమ్మీ చేరికల డ్రామా ఆడుతున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు.

# మధిర మున్సిపాలిటీ లో సాధారణ సమావేశం

**మధిర ,సెప్టెంబర్ 21(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశం లో పల్లు అంశాలపై చర్చించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోషన్స్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ , హెల్త్ అసిస్టెంట్ , ఏ ఈ, టౌన్ ప్లానింగ్ అధికారి,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి పాఠశాలలో ఘనంగా మధిర మండల స్థాయి స్కూల్ గేమ్స్

## చదువుతోపాటు క్రీడలు ఎంతో ఉపయోగం :డిఇఓ



**మధిర, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలుగు తీసేందుకు మధిర మండల స్థాయి గేమ్స్ నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో మధిర ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల మండల స్థాయి క్రీడలను ఆత్కూర్ శ్రీనిధి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు.వారం రోజులపాటు ఈ క్రీడలో జరుగుతాయని ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు. రోజు కో కో అండ్ వాలీబాల్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులు చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో ఉపయోగపడతాయని శారీరిక దారుఢ్యం కి ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ముందుగా శ్రీనిధి విద్యార్థులు ఆటపాటలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి స్కూల్ చైర్మన్ అంజన్ బాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.



# నల్లగట్టు అబ్బుమ్మ దశ దిన కార్యక్రమానికి మాధవి రెడ్డి ఆర్థికసాయం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన నలగట్టు అబమ్మ కొన్ని రోజుల క్రితం స్వర్గస్థులు అయినారు, ఈ విషయాన్ని గ్రామ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.దీంతో అబ్బుమ్మ దశదిన కార్యక్రమానికి శ్రీమతి మాధవి రెడ్డి 5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ సహాయాన్ని గ్రామ నాయకులు సురిగి రాములు, సురిగి ఆంజనేయులు, యువజన కాంగ్రెస్ నాయకుడు దమర్ల సతీష్, గ్రామ నాయకులు గూడూరు ఉమ్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు సలిగంటి రమేష్, కొత్తపల్లి నాగయ్య, గుండాల ఎల్లయ్య తదితరులు కీర్తి శేషులు అబ్బుమ్మ కుటుంబ సభ్యులకు అందించారు.



# సాయిప్రబాత్ నగర్ శ్రీ అభయ టౌన్‌షిప్‌లో బొజ్జ గణపతిని దర్శించుకున్న ఎంఎల్‌ఏ కందాళ



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** శ్రీ అభయ టౌన్షిప్ లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఎంపీపీ బెల్లం ఉమ, జెడ్పీటిసి యడవల్లి వరప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు, సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి, జక్కేపల్లి పిఏసిఎస్ చైర్మన్ చంద్రరెడ్డి, తెరాస నాయకులు ఇంటూరి శేఖర్, కాలనీ వాసులు మహేష్. వెంకటేశ్వర్లు,రవి, సైదా,వెంకట్, నాగిరెడ్డి,శివ, శ్రవణ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎంబీఏ ఫైనల్ ఫేస్ దరఖాస్తుల స్వీకరణ

## పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్

**ఖమ్మం, ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** ఐసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు చివరి దఫా దరఖాస్తు చేసుకునేందుకు నేటి నుంచి వెబ్ ఆప్షన్ అందుబాటులో ఉంటుందని స్థానిక కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఐసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్స్ లో తమ కళాశాల కేయూ కే హెచ్ ఎస్ ఎఫ్ ను మొదటి ప్రాదాన్యతగా ఎంచుకొని సీటు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 24 వ తేదీ నాటికి వెబ్ ఆప్షన్ ప్రక్రియ ముగియనున్నట్లు పేర్కన్నారు. వివరాలకు తమ కళాశాలలో కానీ, సెల్ 9912263863, 9440652571 నెంబర్లను సంప్రదించాలన్నారు.

**రేపటి నుంచి పీజీ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు..**

కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్, ఎకనామిక్స్, ఎంకామ్, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్ష లో అర్హత సాధించిన విద్యార్థులు ఈనెల 23వ తేదీ నుంచి 26 వరకు వెబ్అప్షన్ లో తమ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు కళాశాలలో కానీ సెల్ 9849250633 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# రైతు రుణమాఫీ, బిసి బంధు అమలుకై ఆందోళనకు సిద్ధం కండి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కే.వి రామిరెడ్డి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** రైతు రుణమాఫీ, దళిత, బీసీబందు అమలుకై బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల ఎదుటి ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధం కావాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని చెన్నారం గ్రామంలో పార్టీ జోన్ కమిటీ సమావేశం షేక్ మదార్ సాబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేశానని గొప్పలు చెప్పుకుంటుందని, క్షేత్రస్థాయిలో మాత్రం పూర్తిగా అమలు కావడం లేదని విమర్శించారు. మండలంలోని ముఠాపురం సహకార సొసైటీ పరిధిలో రైతుల అప్పులకు సంబంధించి ఆరు కోట్ల రూపాయలకు పైగా రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 44 లక్షల రూపాయలే మాత్రమే నిధులు వచ్చాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో దళితబంధు, బీసీబందు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ నాయకుల జోక్యంతో అనేక అవకతవకలు చోటుచేసుకుని అబాసు పాలవుతుందన్నారు. దీంతో నిజమైన లబ్ధిదారులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఒకరిద్దరు లబ్ధిదారులకు మాత్రమే పథకం నిధులు పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాలలో వందల సంఖ్యలో రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు నోచుకోక అనేకమంది అర్హత కలిగిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన కుటుంబాలు, పుట్టిన పిల్లల పేర్లు నమోదు కాకపోవడంతో వారు చదువులకు సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. దళిత



కుటుంబాలకు వంద యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించాల్సి ఉన్న క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని బలవంతంగా బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలని, దళిత, బీసీ బందు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలని, రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండస్థలాలు, పింఛన్లు ఇవ్వాలని కోరుతూ సంబంధిత బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట చేపట్టే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, చెన్నారం సొసైటీ చైర్మన్ వందనం నాగేశ్వరరావు, ముఠాపురం సొసైటీ వైస్ చైర్మన్ ఇంటూరి అశోక్, గుగులోతు వీరు, రాసాల నవీన్, భూక్యజ్యోతి, పగడాల నాగేశ్వరరావు, పోట్లబాస్కరావు, రామకృష్ణ, తిరుమలి, నెల్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ డీలర్ల సమస్యలపై కేంద్ర మంత్రికి ఎంపీ రవిచంద్ర వినతి



**ఖమ్మం, సెప్టెంబర్, 21(మనం న్యూస్) :** తెలుగు రాష్ట్రాలలోని ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ డిస్ట్రిబ్యూటర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ ఆవరణలో కేంద్ర పెట్రోలియం, సహజ వనరుల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరిని కలిసారు. గడిచిన నాలుగేళ్లుగా ఎల్పీజీ డీలర్లకు డొమెస్టిక్ సిలిండర్ సరఫరా పై ఇచ్చే కమీషన్ పెంచడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ వంట గ్యాస్ సిలిండర్ ధరలు ఒక్కసారిగా రూ. 200 లు తగ్గించడం తో.. అంతకుముందే వేలాది సిలిండర్లు స్టాక్ పెట్టుకున్న డీలర్లు నష్టపోయారని.. వారికి తగ్గిన ధర ప్రకారం రీ ఎంబర్స్ చేయాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి పూరి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎల్పీజీ డీలర్ల సంఘం తెలంగాణ అధ్యక్షుడు కె. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు సుమన శేఖర్, మాజీ అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# 23న సెమినార్ ను జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈ నెల 23, 24 తేదీల్లో ఖమ్మం మంచికంటి హాల్లో జరుగుతున్న సందర్భంగా ప్రారంభం రోజున మణిపూర్ మారణకాండ దేశ రాజకీయ ముఖచిత్రం అనే అంశం పై జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు మధు యువతకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నేలకొండపల్లి, గువ్వలగూడెం, అనాసాగరం గ్రామాలలో సంఘం క్లాసులు సెమినార్ను జయప్రదం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు మధు మాట్లాడుతూ ఈ సెమినార్ కు ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు హాజరవుతున్నారని తెలిపారు. శిక్షణ తరగతుల అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరుద్యోగ యువజన వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాసు, నాగేంద్రబాబు, అశోక్, భద్రం, రాజేష్, అనిల్, తిరపారావు, లెనిన్, పి అశోక్, ఎలగొండ నవీన్, సూర్యనారాయణ, షేక్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన సదస్సులు....

**దంతాలపల్లి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):**సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నట్లు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం దంతాలపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్ హెచ్ జి మెంబర్లు,స్కూల్ పిల్లలకు అవగాహన సదస్సులు ఏర్పాట్లు చేసినట్టు ఎంపీఓ అప్సర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, తడి చెత్త,పొడి చెత్త నిర్వహణ గురించి అవగాహన కల్పించి, స్కూల్ పిల్లలచే ప్రతిజ్ఞ చేయించవన్నారు. కార్యక్రమంలో ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, బీసీ హాస్టల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పిల్లలు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్నదానం ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరం 14వ డివిజన్ గొల్లగుడెం రోడ్ శ్రీ సద్గురు సాయి బాబా ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన గణేష్ మండపాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దర్శించుకున్నారు. సాయి బాబా ఆలయంలో బాబా ను దర్శించుకుని ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఖమ్మం నగరం ఎన్ఎస్టి రోడ్ నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపాన్ని మంత్రి పువ్వాడ సందర్శించి స్వామి వారికి దర్శించుకున్నారు. అనంతరం కమిటీ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# గోపాలమిత్రల గోడు పట్టని....

(మొదటి పేజీ తరువాయి)

11,050 కూడా సకాలంలో రావడం లేదని పెరిగిన ధరలకు కుటుంబ పోషణ భారంగా మారడంతో పలు జిల్లాల్లోని గోపాల మిత్రులు మానసిక వేదనతో గుండెపోటు మరణాలకు గురవుతూ, ఆత్మహత్యలు కూడాజరుగు తున్నాయన్నారు . నిత్యం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ గ్రామాలలో సేవలందించడానికి వెళుతున్న గోపాలమిత్రలకి కనీసం ప్రమాద భీమా సౌకర్యం కూడా లేకపోవడం గమనార్హం . ఇప్పటికైనా ప్రభుత్వం గోపాలమిత్రుల యొక్క సేవలను గుర్తించి పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేస్తూ గోపాల మిత్రులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని మరియు పశుసంవర్ధక శాఖను వేడుకుంటున్నారు . నాటుపశువు అంటే సుమారు 10 నుండి 15 వేల రూపాయల విలువ గల పశువుకు వీరు చేసే కృత్రిమ గర్భధారణ ద్వారా, మేలుజాతి దూడలు జన్మించడం వలన వాటి యొక్క విలువ సుమారు 50 వేల రూపాయల నుండి 70వేల రూపాయల వరకు ఉండడం వలన వీరి ద్వారా చాలా మేలు జరుగడంతో పాటు పాడి రైతుల యొక్క కుటుంబాలు ఆర్థికంగా ఎదుగడానికి దోహదపడుతున్నారు . నిత్యం గ్రామాల్లో ప్రజలకు, పశుపోషకులకు మరియు రైతులకు అందుబాటులో ఉంటారు కనుక వీరి ద్వారా విజయ డైరీకి పాల సేకరణ , మరియు పాలు పాల ఉత్పత్తులు అమ్మకాల్లో కీలకమైన పాత్ర ఉంటుంది . దీని వలన విజయ డైరీ కూడా అభివృద్ధి చెందుతుంది . ప్రభుత్వం కృత్రిమ గర్భధారణకు లక్ష్యాలను నిర్ణయించకుండా, రైతులకి ఉచితంగా ఎద సూదులను ఇవ్వడం ద్వారా అటు రైతులకి మరియు ఇటు ప్రభుత్వానికి కూడా మేలు జరుగుతుందని పలు రైతు సంఘాలు ప్రభుత్వానికి విన్నవించాయి.

# కాంగ్రెస్ గ్రామ కమిటీలు ఎన్నిక



**గూడూరు, సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** గూడూరు మండలంలోని మదనాపురం, గుండెంగ, తేజావత్ రాంసింగ్ తండ, రాజన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయా గ్రామ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీలను, అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. మదనాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఖాజా, గుగులోత్ వాగ్య, తేజావత్ సూర్య, తేజావత్ ఈరు, తేజావత్ రవి, తేజావత్ నంద, బోడ వీరేందర్, భూక్య రవి కుమార్ వారు క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. తేజవాత్ రామ్ సింగ్ తండాలో భూక్య పంతు మాజీ వార్డ్ నెంబర్ టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఆహ్వానించడం జరిగింది, బోడ ఈరు వైయస్సార్సీపి గ్రామ శాఖకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందిమదనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ గ్రామ అధ్యక్షుడుగా లింగాల యాదవ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా బోడ వాల్య, బోడ మోహన్, ప్రధాన కార్యదర్శిగా మాలోతు మోహన్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుగా బోడ బిక్షపతి ఎన్నిక య్యారు. గుండెంగ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా బోడ బాలు, ఉపాధ్యక్షుడుగా బాదావత్ ఈర్య, ప్రధాన కార్యదర్శిగా దామోదర్ కందిక, యువజన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు: బాదావత్ బాలు ఎన్నికయ్యారు. తేజావత్ రాంసింగ్ తండ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా బోడ బోజి, ఉపాధ్యక్షుడుగా భూక్య బిచ్చ్యా, ప్రధాన కార్యదర్శిగా భూక్య పంతు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా భూక్య రాంచందర్ ఎన్నికయ్యారు. రాజన్ పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శ్యామల శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గద్దల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా గట్టి రవి ఎన్నికయ్యారు. ఈ కమిటీల ఎన్నిక కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, టౌన్ ప్రెసిడెంట్ ఎండి రసూల్ గూడూరు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్ ,మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, గోపగాని యాదగిరి, సూర గంగయ్య, ఎలమందల శ్రీను మరియు గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ విస్తృత పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

డెస్కు, వాల్పెయింటింగ్, టాయిలెట్స్, త్రాగునీరు, కిచెన్ షెడ్, అదనపు తరగతి గదులు, కంపౌండ్ వాల్ వంటి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, మంచి వాతావరణంలో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి కలుగుతుందని, మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు సరళమైన పద్ధతిలో విద్యార్థుల బోధన జరగాలని, వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసి మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ చైర్మన్, వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ మొక్కలు నాటారు. అనంతరం మధిర డంపింగ్ యార్డును కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ, తహశీల్దారు వెంకటేశ్వర్లు, ఎం.పి.డి.ఓ, శీలర్ సాహెబ్,ఎం ఇ.ఓ ప్రభాకర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మభ్య పెట్టే మాటలు మాని మా మొర ఆలకించండి

**...అంగన్వాడి సమస్యలపై మంత్రి సత్యవతి ఇంటి ముందు ధర్నా ... పెద్ద ఎత్తున కదిలి వచ్చిన అంగన్వాడీలు**

**మహబూబాబాద్, సెప్టెంబర్: 21 (మనం న్యూస్) :** అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ సమస్యలపై మంత్రి సత్యవతి రాథోడ్ మభ్యపెట్టే ప్రకటనలను మానుకోవాలని కోరుతూ అంగన్వాడి హెల్పర్స్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇంటిముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి నాయకులు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు బి అజయ్ జిల్లా కార్యదర్శిలు ఉపేందర్ వేషపల్లి నవీన్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కార్యదర్శులు స్నేహ బిందు ఎల్లారీశ్వరి లు మాట్లాడుతూ. మంత్రి సత్యవతి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా కాకుండా మభ్య పెట్టే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఇది వారికి తగదని అన్నారు. సమ్మె చేస్తున్న సంఘాల నాయకులను పిలిపించి మాట్లాడకుండా సమ్మెలో లేని సంఘాలతో మాట్లాడి సమస్య పరిష్కారం అయిందని చెప్పడం శోచనీయమని వారు తెలిపారు. మంత్రి ఇప్పటికైనా చర్చలు జరిపి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం రెచ్చగొట్టే వైఖరిని మానుకోవాలని, వారి న్యాయ పరమైన పోరాటానికి ప్రజా మద్దతు వస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీలు పని చేస్తున్నారని తెలిపారు. 48 సంవత్సరాలుగా ఐ.సీ.డీ.ఎస్ లో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, వారికి కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి అని ఆశించిన కార్మికవర్గానికి నిరాశే ఎదురయిందన్నారు. పని ఒత్తిళ్లు, అధికారుల వేధింపులు, సమయానికి రావాల్సిన సరుకులు రాకపోవడం లాంటి అనేక ఇబ్బందులు వారికి పెరిగిపోతున్నాయన్నారు.తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన



అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాడు చంద్రబాబు హయంలో ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా వెళ్ళితే కార్మికులపై గుర్రాలతో తొక్కించి, లాఠీచార్జీ. వాటర్ ట్యాంకర్లతో కొట్టించిన ప్రభుత్వం నేడు ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. ఉద్యోగులు సమ్మెలో ఉంటే, ఇతర రంగాల ఉద్యోగులను తీసుకువచ్చి ఆ సెంటర్లను ఓపెన్ చేసేల ఒత్తిడి చేయడం సరికాదనీ అన్నారు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు: చెల్లించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రకటించి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభమై 11 రోజులు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జేఏసీ సంఘాలతో చర్చలు జరిపి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.సమ్మెలో లేని సంఘాలను పిలిచి మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం చర్చలు జరిపారన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల బ్రతుకులతో ఆడుకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. మంత్రి జరిపిన చర్చల్లో రెగ్యులరైజేషన్, కనీస వేతనం, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు లాంటి ముఖ్యమైన డిమాండ్లు లేవన్నారు. అంగన్వాడీల రిటర్మెంట్ వయసు బతికున్నప్పుడు కావాల్సిన వాటిని విడిచి దహన సంస్కారాలకు టీచర్ కు రూ.20000, ఆయాలకు రూ.10,000 నిర్ణయించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ ఏఐటీయూసీ నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, కందునూరి శ్రీనివాస, దుండు వీరన్న, పోతుగంటి మల్లయ్య, దాసరి మల్లేష్, బెస్త సంపూర్ణ, గుగులో సరోజ, తిరుపతమ్మ, స్వరూప,చిర్రా లక్ష్మీనరసమ్మ, మరియా, ఎల్లమ్మ, బానోతు లలిత సౌమ్య స్వరూప మంగా జ్యోతి, రఫియా, శైలజ, రజియా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్దవంగర, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన ధర్మారపు వీరన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన చిత్ర పటానికి బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు రాంపాక కిరణ్ పూలమాల వేసి, నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు, ఈ కార్యక్రమంలో రాపాక నారాయణ, మల్లేష్, గణేష్,జలగం మల్లేష్, రాంపాక దయాకర్, సందీప్, జలగం రవి, సతీష్, యాకయ్య, సోమయ్య, వెంకన్న, శ్రీను, బాలమణి, ఉమా, సుమలత, పాల్గొన్నారు.

## పర్వతాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



**పెద్దవంగర, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) :** మండలంలోని చిట్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వల్లపు పర్వతాలు కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో ఉపాధ్యక్షులు రంగు మురళి, చిట్యాల గ్రామం పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్, నాయకులు తోటకూరి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, కాలేరు కరుణాకర్, గద్దల స్వామి, ఆవుల మహేష్, సంతోష్, వినోద్ గౌడ్, వెంకన్న, కుమార్, హరీష్, పరుశరాములు, రాంసింగ్, సతీష్, రామ్ చరణ్ తదితరులు ఉన్నారు.

## డోర్నకల్ నియోజకవర్గ ప్రజలే రెడ్యానాయక్ కు బలం,బలగం..

**–సంక్షేమ పథకాలే బి ఆర్ యస్ ను గెలిపిస్తాయి**

**–బారస మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు**



**దంతాలపల్లి, సెప్టెంబర్21 (మనం న్యూస్):** దేశంలో ఏక్కడ లేని,ఇవ్వని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి ఇస్తుందని భారత రాష్ట్ర సమితి దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు అన్నారు గురువారం మనం న్యూస్ తో మాట్లాడుతూ డోర్నకల్ నియోజక వర్గంలో రెడ్యానాయక్ గెలుపు కాయం అని అన్నారు,డోర్నకల్ ప్రజలే ఆయనకు బలం బలగం అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పతకాలు అందిస్తుందని అన్నారు, దళితులకు దళిత బంధు, గృహాలక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు,డబులు బెడ్రూం లు,వికలాంగులకు3 వేల నుండి 4 వేల కు పెన్షన్లు పెంచడం, అనేక మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరించి ,కాళేశ్వరం,ఇరవై నాలుగు గంటల విద్యుత్ ను రైతులకు అందిస్తూ,రైతు బంధు,రైతు బీమా,రుణమాఫీ లాంటి పథకాలు ప్రజలకు అందస్తూ దేశ చరిత్ర లోనే గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని సగౌరవంగా తెలంగాణా ప్రజలు చెప్పుకోవాలని అన్నారు,రైతు కుటుంబం లో పుట్టి రైతన్నల సాధక బాధకాలు తెలిసి రైతు సంక్షేమమే ధ్యేయం గా ఆయన పనిచేస్తున్నారని అన్నారు,మరల ఈ ఎన్నికల్లో మల్లి వచ్చేది బి ఆర్ యస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు,ఇన్ని మంచి పథకాలను ప్రజలకు అందిస్తున్నాదుకు ప్రజలు బి ఆర్ యస్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద జంక్షన్ నుండి ఈదులపూసపల్లి మెయిన్ రోడ్డు వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. అధికారులకు సూచనలు చేసి అభివృద్ధి పనులకు సహకరించాలని స్థానిక ప్రజలను కోరిన...మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వెంటమున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డి ఈ ఉపేందర్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ ఏఈ సురేష్ , గోగుల రాజు , డోలి లింగుబాబు, డోలి సత్యనారాయణ, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## గులాబీ తోటలోకి ఎన్నారై సునీల్ రెడ్డి

**పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి**

**పెద్దవంగర, సెప్టెంబర్ 21, (మనం న్యూస్) :** గులాబీ పార్టీలోకి ఎన్నారై సునీల్ రెడ్డి చేరారు. గురువారం రోజున మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు, సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎర్రబెల్లి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ సునీల్ రెడ్డి చేరడం పెద్దవంగర మండలంలో ఎంతో బలం చేకూరిందని అన్నారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై బిఆర్ ఎస్ లో చేరుతున్నామని, వచ్చే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొర్రూర్ ఎస్ ఎ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కిషోర్ రెడ్డి, రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్య, పాకనాటి ఉపేందర్ రెడ్డి, సోమారెడ్డి, శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, జలగం శేఖర్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 108 రకాలతో వినాయకునికి నైవేద్యం



**గార్ల, సెప్టెంబర్ 21(మనం న్యూస్):**

గార్లలో గణేష్ యువసేన అధ్వర్యంలో21వ సంవత్సర గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారంనాడు రాత్రివినాయకునికి 108 రకాల నైవేద్యాలను చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమమును అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించి నిర్వహకులు చేసిన 108 రకాల వంటకాలను వినాయకునికి నైవేద్యంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గణేష్ యువసేన కమిటీ సభ్యులు విశాల్ జైన్,పతగి ప్రవీణ్,కట్టా.రమేష్,కోదుమూరి రాకేష్, కొండపల్లి క్రిష్ణాతదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం... సేవా పథం

## – అవసరార్థులకు చేయూత అందిస్తున్న మాలోతు సునీత రాజేందర్

**తొర్రూరు, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** సొంత లాభం కొంతమాని పరుల సేవకై పాటుపడవోయ్... అన్న గురజాడ మాటలే వారికి స్ఫూర్తి మంత్రమయ్యాయి. వారు చేసే వృత్తి వేరైనా ప్రవృత్తి మాత్రం సేవే...తొర్రూరు మండల వ్యాప్తంగా ఎవరికి ఏ ఆపద వచ్చినా వారు క్షణాల్లో వాలిపోతారు. వచ్చిన సాయం అందించి స్వాంతన చేకూరుస్తారు. అకాలంగా కుటుంబ సభ్యున్ని కోల్పోయిన వారికి ఆర్థిక చేయూత అందించడం, పలు ప్రత్యేక సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు, ఆర్థిక సహకారం, వస్త్ర దానం వంటి సామాజిక బాధ్యత గుర్తుచేసే కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.తొర్రూరు మండల శివారు భోజ్య తండా గ్రామ పంచాయతీకి చెందిన మాలోతు సునీత రాజేందర్ సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.

చేపట్టిన కార్యక్రమాలు ఇవే....

– బొజ్జ తండా పంచాయతీ రూ. ఐదు లక్షలతో దుర్గమ్మ గుడి నిర్మాణానికి సహకారం అందించాడు.

– బొజ్జ తండాలో భూక్య తిర్మి మృతి చెందగా రూ.5 ఐదు వేల ఆర్థిక సహాయం, క్వింటా బియ్యం అందించాడు.

– వెలికట్ట గ్రామవాసి డి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పరిస్థితిని తెలుసుకున్న సునీత రాజేందర్ ఆ కుటుంబానికి రూ.5016 సాయం అందించి మానవత్వం చాటుకుంది.

– తండాలో ఏ పండుగైనా, శుభకార్యం జరిగిన సునీత రాజేందర్ చేయూతనందిస్తున్నారు.

– ఆపదలో ఉండి తమను సంప్రదించిన వారికి తోచిన సాయం అందించి వారికి అండగా నిలుస్తున్నారు.

– లంబాడా, గిరిజన సంఘాల ఐక్యతకు కృషి చేస్తూ ఆయా సంఘాల అభివృద్ధికి హార్దిక చేయూత అందిస్తున్నారు.

– తీవ్ర అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలైన వారికి తగు సహాయం అందించి, నాణ్యమైన వైద్యమందేలా కృషి చేస్తున్నారు.

– పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తె మట్టెలు అందిస్తున్నారు.

– బోజ్యా తండా పంచాయతీ ఎన్నికల్లో మాలోతు సునీత రాజేందర్ కేవలం ఐదు ఓట్ల తేడాతో ఓడిపోయారు. వెలికట్ట ఎంపీటీసీగా సైతం బరిలో నిలిచి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. ప్రజల్లో వారిపై విపరీతమైన అభిమానం ఉంది.



సేవలోనే సంతృప్తి: మాలోతు సునీత రాజేందర్

సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుంది. మానవసేవయే మాధవసేవ అనే సూత్రాన్ని నేను గట్టిగా నమ్ముతాను. ఎవరు ఆపదలో ఉన్న ఆదుకోవడం మానవ ధర్మం. దాన్ని నేను తూచా తప్పక పాటిస్తాను. భర్త రాజేందర్ స్ఫూర్తితో సహకారంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాను. నాకు స్థానికులు మంచి సహకారం అందిస్తున్నారు. మునుముందు సైతం ఈ సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తాను.

# ధన్యజీవి బల్ల సాయికుమార్

## – చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరం
## – సాయి ఆశయ సాధనకు కృషి చేద్దాం
## – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా


**భద్రాచలం ,సెప్టెంబర్ 21( మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతూ అందరి తో మమేకమై జీవించడం కొందరికే సాధ్యమని, అలాంటి ధన్యజీవి బల్ల సాయికుమార్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష అన్నారు. సాయి సంస్మరణ సభ గురువారం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి అకోజ్ సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పాష మాట్లాడుతూ చిన్న వయసులోనే సాయి మన నుండి దూరం కావడం బాధాకరమని. కానీ పుట్టిన వారు మరణించక తప్పదని చెప్పారు. సాయి లాంటి సంఘజీవి మరణించినప్పటికీ చిరకాలం ప్రజల గుండెల్లో చిరంజీవిగా మిగిలిపోతారని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయసు నుండే కమ్యూనిస్టు భావాజాలానికి ఆకర్షితుడైన సాయి విద్యార్థి దశ నుండి పోరాటాల్లో పాలుపంచుకున్నారని చెప్పారు. ఏఐఎస్ఎఫ్ నాయకునిగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశాడని అన్నారు ఏఐవైఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువజన సమస్యల పరిష్కారం దిశగా అనేక పోరాటాలు రూపొందించారని చెప్పారు. యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన యువజనులను ఏకం చేసి ముందుకు నడిపించారని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శిగా, డివిజన్ కార్యదర్శిగా కార్మిక రంగ సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ విధానాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారని తెలిపారు. కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం హక్కుల కోసం సాయి సాగించిన



పోరాటం చిరస్మరణీయమని గుర్తు చేశారు. తమ ఇంట్లో ఓ సభ్యుడిగా ఉండేవాడని సాయి మరణ వార్త తెలుసుకున్న మా కుటుంబమంతా బోరున వెలిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి కుటుంబానికి సిపిఐ అండదండగా ఉంటుందని భరోసా కల్పించారు. సాయికుమార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు భద్రాద్రి వెంకటేశ్వరరావు ఎస్వీఎస్ నాయుడు, నరాటి ప్రసాద్, మువ్వా రామలక్ష్మి పాల్గొన్నారు.

## కల్లూరులో 15 వ మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** రైతన్నలకు నాణ్యమైన ధరలో ట్రాక్టర్లను సరఫరా చేయడంలో అత్యాధునిక వ్యవసాయానికి అనువైన వ్యవసాయ యంత్రాలను తయారు చేయటంలో మహేంద్ర ట్రాక్టర్ యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని వారి సౌజన్యంతో వెంకటరమణ ఆటోమొబైల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రైతులకు సర్వీస్ చేయడంలో తనకు తానే సాటి అని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం మండలంలోని మహేంద్ర ట్రాక్టర్స్ 15వ షోరూం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోనే అత్యధిక వ్యవసాయ ఆధారిత ప్రాంతం సత్తుపల్లి నియోజకవర్గమని, జిల్లా వ్యాప్తంగా ఎంత దాన్యం పడుతుందో సత్తుపల్లి నియోజకవర్గంలో దాదాపుగా అంత ధాన్యం పండిస్తున్నారని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించాలని వెంకటరమణ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ఇప్పటికే సత్తుపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలలో మహేంద్ర ట్రాక్టర్ షోరుం లు ప్రారంభించిందని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ముందంజలో ఉన్న షోరూం యాజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.వారి యొక్క వ్యాపార అభివృద్ధి దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ , రైతు బంధు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, మహీంద్రా ఎండి వికాస్ ,సర్వీస్ జీఎం అన్వర్ ,జిఎం హుస్సేన్ చౌదరి టీం మేనేజర్,శ్రీను,మేనేజర్ రంగా, సత్తుపల్లి బ్రాంచ్



మేనేజర్ వెంకట్, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడగంటి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్థంతి సందర్భంగా అన్నదానం



**తొర్రూర్ :** మండల పద్మశాలి సంఘం తొర్రూర్ వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వంగ అమరేందర్ ఆధ్వర్యం లో100 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ కోశాధికారి చంద రాజు ఉపాధ్యక్షులు బుధారపు చంద్రమౌళి పెండేం ప్రేమ్ కుమార్ మార్గం ఉపేందర్ కొండ్లె ఉప్పల్ నారాయణ జంజీరాల ఉపేం దర్ జిగిజర్ల శ్రీను చిలుక మారి శివరాం కొండ బత్తుల శ్రీనివాస్ చింతకింది మధుకర్ గుండా ప్రభాకర్ గోనె ప్రవీణ్ గుండా శ్రీనివాస్ బాసాని శ్రీనివాస్ కొండ బత్తుల వీరయ్య పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిస్తాం



**తొర్రూరు, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తొర్రూరు మండలం అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘం మహబూబాద్ జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలంగాణ మొదటి తరం ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 11 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వంగ అమరేందర్ ఆధ్వర్యంలో వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి కులంలో పుట్టడం ఆ కులానికి వన్నె తెచ్చే విధంగా ఆయన దేశంలోని స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించి వివిధ మంత్రి పదవులను ఆయన సమర్థవంతంగా చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అందరి చేత బాపూజీ అని పిలిపించుకునే అంత స్థాయికి ఎదిగిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన యొక్క ఆశయాలను ఈ తరం యువత ముందుకు తీసుకుపోవాలని అన్నారు అంతే కాకుండా తెలంగాణ మొదటి తరం ఉద్యమకారుడుగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి యువతను మేలుకొలిపాడు తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన తన మంత్రి పదవిని కాళీ గోటుతో సమానమని రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారు కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమ నాయకుడిగా పోరాటం చేశాడు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు సమయంలో జలదృశ్యంలోని తన ఇంటిని పార్టీ ఆఫీసుగా చేపట్టి కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు ఈ రాష్ట్రంలో పద్మశాలి కులం వారికి రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారు కాబట్టి వారికి ఎమ్మెల్యేలు ఎంపీల సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి చందా రాజు ఉపాధ్యక్షులు బుధవారం చంద్రమౌళి పెండెం ప్రేమ్ కుమార్ మార్గం ఉపేందర్ కొండల ఉప్పల నారాయణ ఉపేందర్ జగిచర్ల శీను చిలక మారి శివరాం కొండ బత్తుల శ్రీనివాస్ చింతకింది మధుకర్ గుండా ప్రభాకర్ గోనె ప్రవీణ్ గుండా శ్రీనివాస్ బాసాని శ్రీనివాస్ వీరయ్య పాల్గొన్నారు.